

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 17 జనవరి 2025 — పేజీలు : 04


# పెనుకొండకు పెద్ద ఎత్తున పరిశ్రమలు : మంత్రి సవిత

అభివృద్ధిపై చర్చకు సిద్ధం

వైసీపీకి మంత్రి సవాల్

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ జనవరి 16 ప్రభాతవార్త**

పెనుకొండ పట్టణానికి త్వరలో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మాత్యులు సంజీవరెడ్డి గారి సవిత గురువారం పట్టణం లోపలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన తదనంతరం సభలో ప్రసంగించారు. అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు ఐదు సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మేము ఆరు నెలల లోనే చేసి చూపిస్తున్నాం. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని అదేవిధంగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా ఉన్న శంకర్ నారాయణ ఇదే రోడ్డు లోనే వాకింగ్ చేసే వారిని కనీసం ఈ రోడ్ కూడా వేయలేక పోయారని మంత్రి విమర్శించారు. గతంలో కొనాపురం గ్రామానికి రోడ్ వేయమని ఎన్నోసార్లు ధర్నాలు చేసామని గుంతల రోడ్ లో వరినాట్లు కూడా వేసి నిరసన తెలిపామని , గత పాలకులు, అధికారులు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రోడ్డు వేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చామని ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు భూమిపూజ చేస్తున్నామన్నారు త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు...రూ.కోటి 53 లక్షలు తో అభివృద్ధి పనులకు భూమి పూపట్టణం పరిధిలో కోటి యాభై మూడు లక్షలు రూపాయలు వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి సవిత భూమి పూజ చేశారు. ప్రధాన రహదారి నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే దారికి 50 లక్షల రూపాయలు, మడకశిర రోడ్డు నుండి కోనాపురం కు వెళ్లే దారి డ్రైనేజ్ నిర్మాణానికి కోటి 3 లక్షలు రూపాయలు నిర్మాణ పనులకు మీ భూమి పూజ చేశారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ. పట్టణ కన్వీనర్. శ్రీరామ్ యాదవ్ మండల కన్వీనర్ సిద్దయ్య స్థానిక నాయకులు తివేంద్ర మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ తహాసిల్దార్ శ్రీధర్ ఎంపీడీవో నరేష్ కృష్ణ లు పాల్గొన్నారు.




మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సవిత

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించండి

## - 100% రుణాలు మంజూరుచేయండి - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



బ్యాంకర్లతో సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను నెల రోజుల్లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలు డి.ఎల్. టి.సి జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. బ్యాంకులు రుణాల మంజూరులో 100 శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. స్టాండప్ ఇండియా కింద ప్రతి బ్యాంకు రెండు రుణాలను ఖచ్చితంగా మంజూరు చేయాలని, అన్ని బ్యాంకులు నెలరోజుల్లోగా కేటాయించిన రుణాలను మంజూరు చేయాలన్నారు. సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్క బ్యాంకుల బ్రాంచ్‌లకు కూడా లబ్ధిదారుల దరఖాస్తులను పంపించాలని, యుబిఐ మంజూరు చేసిన అన్ని జెనరిక్ దుకాణాల రుణాలు,వ ండల్ సిహెచ్‌సి క్లస్టర్‌లు మరిన్ని జెనరిక్ దుకాణాలను మరియు ఉన్నత సంస్థలను మరిన్ని జెనరిక్ దుకాణాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్, ఈ బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ కింద అర్హులైన వారందరికీ రుణాల మంజూరు చెయ్యాలని ఆదేశించారు .జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లాస్థాయి సమీక్ష కమిటీ సమావేశానికి సంబంధించి సంవత్సరానికి సరిపడే ముందుగానే షెడ్యూల్ ని తయారు చేయాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఇందులో ప్రణాళిక ప్రకారం చర్చించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కమిటీలో చేయాల్సిన పనులు, చేరుకోవాల్సిన లక్ష్యాలపై బ్యాంకర్లంతా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఫైనాన్షియల్ లిటరసీ సెక్టార్లు, ఇతర పథకాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్టాండప్ ఇండియా, విద్య రుణాలు, వ్యవసాయ సదుపాయాలు, స్వానిధి, రివర్స్ రుణాలు, ఎంప్లాయిమెంట్ జనరేషన్ రుణాలు, పీఎంఈజీపి, విశ్వకర్మ, హార్టికల్చర్ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల కోసం రుణాల మంజూరు, తదితర అన్ని రకాల పథకాల కింద పూర్తి స్థాయిలో లక్ష్యాలను త్వరితగతిన చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రమణ కుమార్, బీసీ కార్పొరేషన్ డి సుబ్రహ్మణ్యం, నాబార్డ్ ప్రతినిధి అనురాధ, వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జెడి సెరికల్చర్ పద్మావతమ్మ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శుభ దాస్ సంబంధిత అధికారులు, ఏపీ జి, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, ఐఒబి, కర్ణాటక బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంబంధిత బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చిత్తశుద్ధితో నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 16 ప్రభాతవార్త**

జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బంధీగా చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2025 పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి వుందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చని దేశంలో జనాభా ఎక్కువని వున్న మౌళిక సదుపాయాల్లోనే ఎలా భద్రతగా వుండవచ్చు అనే దానిపై అందరికి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఈ నెల 17 నుండి రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంధ సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపిఎస్‌ఆర్టీసి సిబ్బందితో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ నెల 18 నుండి 21వతేదీ వరకు మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో నడిపే వాహనాలను స్పీడ్‌గన్‌తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్‌బెల్ట్ లేకుండా వాహనం నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ తదితర యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈ నెల 22 నుండి 23వతేదీ వరకు జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం చేసి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టడం చేయాలన్నారు. అనంతపురం కార్పోరేషన్ పరిధిలో కూడా బ్లాక్ స్పాట్లలో పరిశీలన చేయాలన్నారు. ఈ నెల 24వతేదీన డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించడం, 25న పలు యాక్టివిటీలు చేపట్టడం, 26,27 తేదీల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్‌లు నిర్వహించడం, 30,31తేదీల్లో బైకు ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఇలా ఇచ్చే నెల 15వతేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాల్లో పలు యాక్టివిటీలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పి డివి రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు. ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎన్‌హెచ్‌ఏఐపిడి తరుణ్‌కుమార్, ఆర్డీఒలు లక్ష్మీనారాయణ, రమేష్, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీత, రాజగోపాల్, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కెఎల్‌ఎన్ ప్రసాద్, శ్రీనివాసులు, రఘునాథ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# కందుల కొనుగోళ్లు ఇంకెప్పుడో..?!

- క్వింటాల్ రూ.7,550 మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం
- మార్కెట్ యార్డు, కల్లాల్లో రాసులు పోసుకొని పడిగాపులు పడుతున్న రైతులు
- కర్నాటక రాష్ట్రం రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అమ్ముకొంటున్న మరికొందరు
- నేడు గరిష్ఠంగా ధర రూ.7,300కు పతనం కావడంతో రైతుల్లో ఆందోళన



కందుల రాసులతో మార్కెట్ యార్డు ఆవరణం నిండిపోయిన దృశ్యం



పంటను నూర్పిడి చేసుకొంటున్న రైతులు

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

ప్రభుత్వం కందుల కొనగోళ్లు ప్రారంభించక పోవడంతో రైతులకు పడిగాపులు తప్పడంలేదు. ఈ ఏడాది పంట దిగుబడి బాగుండటంతో పెట్టుబడి ఖర్చులు పోనూ లాభపడతామని రైతులు అనుకున్నారు. రైతుల డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కందులను కొనగోళ్లు చేపడతామని రైతులు రైతు సేవా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కందుల మద్దతు ధరను క్వింటాల్‌కు 7,550 రూపాయలుగా గత డిసెంబర్ నెలలో ప్రకటించింది. అయితే మద్దతు ధర ప్రకటించి దాదాపు నెలరోజులు కావస్తున్నా కొనగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో అనేక మంది రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కర్నాటక రాష్ట్రం రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ పంటను విక్రయించుకొంటున్నారు. అయితే అందరూ రాయచూర్‌కు రైతులు వరుస పెడుతుండటంతో ఇదివరకు క్వింటాల్ 6,700 రూపాయల నుండి 8,900 వరకు ధర పలికిన కందులు నేడు తేమశాతం ఇతరత్రా కారణాలతో అమాంతం ధర పడిపోగా 6,300 రూపాయల నుండి 7,300 రూపాయలకుకు మించడంలేదు. వివరాల్లోకి వెళితే...బహిరంగా మార్కెట్‌లో కందుల ధర రోజు రోజుకూ పైపైకి ఎగబాకుతుండటంతో గత ఏడాది ఖరీఫ్ పంట కాలంలో రైతులు వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజినల్‌లోని నాలుగు మండలాల్లో అత్యధికంగా 37,242 హెక్టార్లలో కంది పంటను సాగు చేశారు. ఇందులో ఉరవకొండ మండలంలో 6,036 హెక్టార్లు, విడపనకల్లు మండలంలో 7,453 హెక్టార్లు, వజ్రకరూరు మండలంలో 13,845 హెక్టార్లు, గుంతకల్లు మండలంలో 9,908 హెక్టార్లలో సాగైంది. అయితే ప్రకృతి అనుకూలించడంతో పంట ఏపుగా పెరిగి దిగుబడి కూడా ఎకరాకు 5 నుండి 7 క్వింటాళ్ల వరకు వచ్చింది. బహిరంగ మార్కెట్‌లో కందుల ధర క్వింటాల్ 6,700 రూపాయల నుండి 8,900 రూపాయల వరకు ధర ఉండటంతో ఎకరాకు పంట పెట్టుబడికైన ఖర్చు దాదాపు 18,000 రూపాయలు పోనూ ఎంత లేదన్నా 30,000 రూపాయలకు తక్కువ కాకుండా ఆదాయం వస్తుందని సంతోషపడ్డారు. పంటను కోసి నూర్పిడి చేసి కొందరు రైతులు ఇళ్లకు, మరికొందరు మార్కెట్ యార్డుకు, ఇంకొందరు కల్లాల్లోనే ఆరబెట్టుకొంటున్నారు. ఈక్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కందుల కొనగోళ్లు చేపడుతామని క్వింటాల్ కందికు మద్దతు ధరను రూ.7,550గా మార్క్‌ఫెడ్ ప్రకటించి రైతు సేవా కేంద్రాల్లో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గత డిసెంబర్ నెలలో సూచించడంతో రైతులు సంతోష పడ్డారు. అయితే నేటి వరకు కూడా కొనగోళు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో కొందరు రైతులు మంచి ధర పలుకుతున్న కర్నాటక రాష్ట్ర రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ క్వింటాల్ కందులను తేమశాతం, నాణ్యతను బట్టి 6,700 రూపాయల నుంచి 8,900 రూపాయల వరకు విక్రయించారు. దీంతో రైతులందరూ అక్కడే క్యూ కడుతుండటంతో అక్కడ ఇటీవల ధర అమాంతం పడిపోయింది. నేడు 6,300 రూపాయల నుండి 7,300 రూపాయలు మించి ధర రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా కందుల కొనగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతున్నారు. రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ పంట విక్రయించాలంటే ఒక క్వింటాల్‌కు రూ.300 ఖర్చు వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఐదు ఎకరాల పంటను రాయచూర్‌లో విక్రయించాం : -రైతు అప్పర రాము, ఉరవకొండ.



కందుల కొనగోలు కేంద్రాలు స్థానికంగా ప్రారంభం కాకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టు ఇతరత్రా ఖర్చులు క్వింటాల్‌కు దాదాపు 300 రూపాయల వరకు ఖర్చుపెట్టుకొని రాయచూర్ మార్కెట్‌కు తీసుకెళ్లి క్వింటాల్ 7,400 రూపాయలతో విక్రయించాం. మరో మూడు ఎకరాల పంటను మార్కెట్ యార్డు ఆవరణంలో వేసుకొని పడిగాపులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే కొనగోలు కేంద్రాలు ప్రారంభించాలి.

### కొనగోలు కేంద్రం ప్రారంభిస్తే ఇక్కడే పంట అమ్ముతాం : -రైతు అండేల నాగరాజు, ఉరవకొండ.



ప్రభుత్వం కందుల కొనగోలు కేంద్రం ప్రారంభిస్తే ఇక్కడే పంటను అమ్ముతాం. 4 ఎకరాల్లో పంట సాగు చేయగా దాదాపు 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. గడిచిన 20 రోజులుగా పంటను మార్కెట్ యార్డు ఆవరణంలో రాసులుగా పెట్టుకొని ఆరబెట్టుకొంటూ పడిగాపులు పడుతున్నాం. రాయచూర్ మార్కెట్‌కు వెళ్లి అమ్ముకుందామనుకుంటే అక్కడ కూడా ఇప్పుడు ధర గణనీయంగా పడిపోయిందని తెలుస్తోంది.

# డ్వామాలో కీలక పోస్టులు ఖాళీ..!

- ఖాళీగా ఉన్న ఏవో,ఎఫ్ఎం,ఈజీసీ సూపరింటెండెంట్, ఐదు ఏపీడీ పోస్టులు
- ఇతర అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగింతతో పెరిగిన పనిఒత్తిడి
- తెలిసినా పట్టించుకోని ఉన్నతాధికారులు




**అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

డ్వామా గత కొన్ని నెలలుగా కీలక పోస్టులు ఖాళీగా వున్నాయి. ఖాళీ పోస్టుల బాధ్యతలను ఇతర అధికారులకు అదనంగా అప్పగించడంతో తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.

అనంతపురం జిల్లా డ్వామా పీడీ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న విజయలక్ష్మి దాదాపు మూడు నెలల క్రితం గుంతకల్లు డీఎల్‌డీవోగా బదిలీపై వెళ్లడంతో ఆ బాధ్యతలను అక్కడే ఏపీడీ (వాటర్‌షెడ్)గా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డికి అదనంగా అప్పగించారు. అలాగే ఫైనాన్స్ మేనేజర్ (ఎఫ్ఎం)గా పనిచేస్తున్న వెంకటనాయుడు ప్రకాశం జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)గా మూడు నెలల క్రితమే బదిలీ అయ్యారు. దీంతో ఆ బాధ్యతలను అక్కడే పనిచేస్తున్న జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డికి అదనంగా అప్పగించారు. ఆ విజిలెన్స్ అధికారి కూడా కర్నూల్ జిల్లా డీఆర్‌డీఏ పీడీ పోస్టు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని, అతి త్వరలో ఆ పోస్టు కూడా ఖాళీ ఏర్పడనున్నట్లు సమాచారం. అలాగే ఈజీసీ (ఉపాధి హామీ పథకం విభాగం) సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ఉరవకొండ ఇన్‌ఛార్జ్ ఏపీడీగా పనిచేస్తున్న ఎంపీడీవో శైలజను అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ఏపీసీగా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ఒకటి,రెండు రోజుల్లో రిలీవ్ కానున్నారు. దీంతో ఆ రెండు పోస్టుల బాధ్యతలు ఇంకా ఎవరికి అప్పగించలేదు. ఎవరికి అప్పగించాలో కూడా తెలియక జిల్లా అధికారులు సతమతమవుతున్నారు. అంతే కాకుండా అనంతపురం ఏపీడీగా పనిచేస్తున్న అనురాధను పత్తికొండ డీఎల్‌డీవోగా బదిలీ చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఆమెను జిల్లా అధికారులు రిలీవ్ చేశారు. కానీ ఆ ఏపీడీ బాధ్యతలను ఇంత వరకు ఎవరికి అప్పగించలేదు. అదే విధంగా రాయదుర్గం ఏపీడీ పోస్టు గత కొంత కాలంగా ఖాళీగా ఉండటంతో అక్కడే ఏపీడీ సీబీగా పనిచేస్తున్న అయేషాకు ఏపీడీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే గుత్తి ఏపీడీగా పనిచేస్తున్న రాజశేఖర్ వచ్చే నెల ఫిబ్రవరిలో పదవీ విరమణ పొందనున్నారు. ఈయను ప్రస్తుతం మెడికల్ లీవ్‌లో ఉండటంతో ఇన్‌ఛార్జ్ బాధ్యతలను తాడిపత్రి ఏపీడీగా పనిచేస్తున్న విజయకుమార్‌కు అప్పగించారు. అలాగే తాడిపత్రి ఏపీడీ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో అక్కడే ఏపీడీ సీబీగా పనిచేస్తున్న విజయకుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇలా ఏవో, ఎఫ్ఎం, ఈజీసీ సూపరింటెండెంట్, ఐదు ఏపీడీ పోస్టులు ఖాళీగా ఉండటం వలన క్షేత్ర స్థాయిలో ఉపాధిహామీ పథకం పనుల పర్యవేక్షణ, బిల్లులు మంజూరు చేయడం, కోర్టు కేసులు, పీజీఆర్ఎస్, తదితర పనుల పర్యవేక్షణ నత్తనడకగా సాగుతోంది. ఖాళీగా ఉన్న కీలక పోస్టుల బాధ్యతలను ఇతర అధికారులకు అదనంగా అప్పగించడంతో తీవ్ర పనిఒత్తిడికి గురవుతున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు నిమిషాల్లో ఫలానా రిపోర్టు కావాలని అడుగుతున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ఐదు ఏపీడీ పోస్టులు ఖాళీగా ఉండటం వలన ఏ విధంగా వివరాలు సేకరించి పంపించాలనో అర్ధంకాక అధికారులు సతమతమవుతున్నారు.. గత కొన్ని నెలలుగా కీలక పోస్టులు ఖాళీగా ఉన్న విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కూడా నేటికీ భర్తీ చేయకపోవడంగా బాధాకరంగా ఉందని, కనీసం ఇప్పటికైనా ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ఇతర అధికారులు,ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

### కీలక పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే : డ్వామా పీడీ సలీంభాష



అనంతపురం జిల్లా డ్వామాలో ఏవో, ఎఫ్ఎం, ఈజీసీ సూపరింటెండెంట్, ఐదు ఏపీడీ పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమే. ఖాళీ పోస్టుల బాధ్యతలను ఇతర అధికారులకు అదనంగా అప్పగించి పనులు చేయిస్తున్నాము. ఖాళీ పోస్టుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అతి త్వరలోనే ఖాళీ పోస్టులు భర్తీ కావడానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కారం చూపాలి-ఎమ్మెల్యే



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**పెద్దవడుగూరు, జనవరి 16 ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని విరుపాపురం (అవులాంపల్లి, కొత్తపల్లి), వెంకటాంపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను నిర్వహించడం జరుగుతోందన్నారు. వివిధ సమస్యలకు సంబంధించి ఈ గ్రామ సభల్లో రైతులు, ప్రజల నుండి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు, గ్రామస్తులు ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం ఆయన గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆవులాంపల్లి కేశవరెడ్డి, బాలిరెడ్డి, గుత్తి అనంతపురం తిలక్‌రెడ్డి, ప్రసాద్‌యాదవ్, మండల తెలుగుదేశం నాయకులు గంగరాజుయాదవ్, నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ రాజారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిరంజీవులు, పరదేశి నారాయణస్వామి, కటిక హరికృష్ణరావు, వెంకటంపల్లి గోపాల, తిమ్మారెడ్డి, విరుపాపురం ముత్యాలరెడ్డి, చిదంబరెడ్డి, కొట్టాలపల్లి పరమేశ్వర్‌రెడ్డి, మండల సమైక్య మహిళలు, అధికారులు, పోలీసు అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ కాపు



గొల్ల ఎర్రప్ప మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాపు

**రాయదుర్గం రూరల్, జనవరి 16 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చదం, చదం గొల్లలదొడ్డి గ్రామ మాజీ సర్పంచ్ గొల్ల ఎర్రప్ప(70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి ఆ గ్రామానికి చేరుకొని ఎర్రప్ప భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.

## రెచ్చిపోతున్న ట్రాన్సఫార్మర్ దొంగలు

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 16 ప్రభాతవార్త**



ట్రాన్సఫార్మర్ ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్ ని ఎత్తుకెళ్లిన దృశ్యం

మండల పరిధిలోని బోరంపల్లి గంగవరం గ్రామాల మధ్యలో ఉన్న ట్రాన్సపార్మర్నీ గురువారం ఉదయం తెల్లవారుజామున ధ్వంసం చేసి అందులోని కాపర్ వైర్నీ దొంగలు ఎత్తుకెళ్లారు బోరంపల్లి కి చెందిన స్థానిక రైతులు పోలీసులకు సమాచారం అందజేశారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ ట్రాన్సఫార్మర్ దొంగలు బోరంపల్లి గ్రామంలో రెండు నెలల వ్యవధిలోనే నాలుగు ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేసి అందులో నీ కాపర్ వైర్ ని ఎత్తుకెళ్లారు అని పంట కోతకు వచ్చే సమయంలో ఇలా ట్రాన్సపార్మార్లు ధ్వంసం చేయడంతో పంటలకు నీరు లేక పంటలు ఎండిపోయి రైతులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పటికీ పోలీసులు ట్రాన్సఫార్మర్ దొంగలను పట్టుకోవడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు , ఇకనైనా అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ దొంగలని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటుచేసి దొంగలను త్వరగా పట్టుకోవాలని రైతులు వాపోతున్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**శెట్టూరు, జనవరి 16 ప్రభాతవార్త**

యువ నాయకుడు చేత వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ. 2025 సంవత్సరానికి సంబంధించి నూతన వార్త క్యాలెండర్ ను నేడు ప్రజా వేదిక దగ్గర సెట్టు రు మండల నాయకులు తో కలిసి తెలుగుదేశం పార్టీ యువ నేత కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు గారి మేనల్లుడు. సెట్టూరు మండల ఇన్చార్జి ధర్మ తేజ. మండల నాయకులతో కలిసి నూతన వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వరదిగా పనిచేస్తున్న వార్త పత్రిక నిజాలు నిర్భయంగా రాసే పత్రిక వార్తాపత్రిక అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెట్టూరు మండల కన్వీనర్. గ్పి. తిప్పేస్వామి. జిల్లా కార్యదర్శి రామరాజు. మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్. సర్పంచులు ఊరల కుమార్. తీన్మార్ తిమ్మరాజు. ప్రభాకర్ రెడ్డి.ఆదిశేషు. బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల. శ్రీరాములు. కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ. తదితరులు పాల్గొన్నారు.

## క్యాటిల్ షెడ్లు త్వరితగతిన పూర్తిచేయండి

### - యంపిడిఓ నందకిషోర్

**బ్రహ్మసముద్రం, జనవరి.16 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపి డి ఓ నందకిషోర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించ జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడి ఓ నందకిషోర్ ఆదికారుల నుద్దేశించి ప్రసంగిస్తూ మండలంలో నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్లు త్వరిత గతిన పూర్తి చేయించాలని తెలియ చేశారు. ఎవరయినా. నిర్మించుకోవడానికి ఆసక్యత గా.ఉన్నట్టయితేవారినుంది లిఖిత పూర్వకంగా వ్రయించుకొని వేరేవారికి కల్పించేందుకు ప్రతి పదనలు కల్పించాలని తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో.ఎంపి డి ఓ నంద కిషోర్. ఏ పిఒ పండరీష్. ఈ సి రాము .టెక్నికల్ అసిస్టెంట్ లు అవినాష్. మల్లికార్జున, రమేష్.మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## గోరంట్ల వాసి...సోమశేఖర్‌కు జైలు శిక్షతోపాటు రూ, 2 లక్షల జరిమాన

### నాటి సిఐ జయ నాయక్, నేటి సీఐ బోయ శేఖర్ ల కృషి ఫలితం.

**గోరంట్ల జనవరి 16 ప్రభాతవార్త**



విచారణ జరిపిన సిఐలు.

కర్ణాటక ప్రాంతం నుంచి అక్రమంగా ఆంధ్ర రాష్ట్రంలోని గోరంట్ల మండలానికి అక్రమంగా మద్యం తరలిస్తూ పోలీసులకు పట్టుబడి కేసు నమోదు కాబడి కోర్టులో విచారణ జరిగి వాస్తవాలు నిరూపణ కావడంతో అక్రమ మద్యం రవాణా చేసిన గోరంట్ల కు చెందిన సోమశేఖర్ కు పెనుగొండ కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రెండు లక్షల జరిమానా విధించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గోరంట్ల పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. జులై 18 2020 నాడు గోరంట్ల చెందిన మారగాని కుంట సోమశేఖర్ అనే వ్యక్తి కర్ణాటక ప్రాంతం నుంచి బెంగళూరు విస్కీ 90 ఎం.ఎల్ 122 ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తుండగా ఆనాటి స్థానిక సీఐ జయనాయక్ మరియు వారి సిబ్బంది ముద్దాయిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అనంతరం పెనుగొండ కోర్టుకు స్థానిక పోలీసులు చార్జ్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ కేసు సంబంధించి ప్రస్తుత స్థానిక సీఐ శేఖర్ ఆధ్వర్యంలో గోరంట్ల పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుళ్లు భాస్కర్ మరియు నారాయణస్వామి లు సాక్షులను సకాలంలో కోర్టుకు ప్రవేశపెట్టగా ఏపీపి శ్యామల విచారణ చేపట్టారు. అయితే ఇందులో ముద్దాయి నేరం చేసినట్లుగా రుజువు కావడంతో పెనుగొండలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బొజ్జప్ప శిక్షణ ఖరారు చేస్తూ సోమశేఖర్ కు మూడు ఏళ్ల జైలు శిక్ష, రెండు లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు గోరంట్ల సీఐ బోయ శేఖర్ తెలిపారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేత పలనినగర్ జట్టు

**లేపాక్షి, జనవరి 16 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న దృశ్యం



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని కొండూరు ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో చలివెందుల సర్పంచు ఉపేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో పలనినగర్ జట్టు, కొండూరు జట్టు తలపడ్డాయి. ఉత్కంఠ భరితంగా సాగిన వాలీబాల్ పోటీల్లో పలనినగర్ జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చలివెందుల సర్పంచు ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో వున్న క్రీడా సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఈ టోర్నమెంట్ బాగా ఉపయోగపడుతుందన్నారు. విజయం సాధించిన జట్టుకు మెడల్‌తో పాటు 10 వేల రూపాయలు, రన్నర్ జట్టుకు మెడల్‌తో పాటు 5 వేల రూపాయల నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, షేక్‌సద్దాంబాష, సిసింద్రీ, మనోజ్, అజయ్, నారాయణరెడ్డి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పరిహారం రైతు ఖాతాలో డబ్బులు జమా

**బెలుగుప్ప, జనవరి 16 ప్రభాతవార్త**



జమా అయిన డబ్బును చూపుతున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో పశువైద్య కార్యాలయంలో గురువారం బెలుగుప్ప తాండాకు చెందిన రైతు ఆర్.వెంకటేష్‌నాయక్ ఖాతాలోకి నష్ట పరిహారం జమా అయ్యాయని పశువైద్యాధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2020 నవంబర్ 14న విషప్రభావంతో 11 గొర్రెలు చనిపోయాయని, పోస్టు మార్టం నిర్వహించి నివేదికలను ప్రభుత్వానికి అందజేశారు. జనవరి 13న రైతు ఖాతాలోకి 60500 రూపాయలు జమా అయ్యాయని తెలిపారు. ఈ నష్ట పరిహారం అందడం వల్ల ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, లక్ష్మీభాయి, గోవిందునాయక్, ప్రసాద్, పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి మారాలి.సిపిఐ పార్టీ

**కణేకల్లు, జనవరి 16 ప్రభాతవార్త:**



విలేఖర్లతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు.

కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తు న్న తీరును వ్యతిరే కిస్తున్నట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్ పీర్ పేర్కొన్నా రు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మాట్లాడుతూ భారత దేశంలో నరేంద్రమోడి తెచ్చిన 150కోట్ల పేద ప్రజలపై కొత్త విద్యుత్ స్మార్ట్ మీటరన్ల తెరపైకి తెచ్చి సామాన్యమైన పేద ప్రజలతో స్మార్ట్ మీటర్లతో నిలువుతోపిడి చేసి ఆదాని అంబానీకి కట్టిపెట్టడానికి శ్రీకారం సిద్ధం చేశారన్నారు. ఈ స్మార్ట్ మీటరన్ల నుండి ప్రతి పేదవానికి అత్యంత భారం ఎందుకంటే పాత మీటర్ల నుండి ప్రతి ఒక్కరూ విద్యుత్ ఎంత వాడుకుంటే అంత బిల్లు చెల్లించేవారని, కానీ పాత మీటర్లతో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి లాభాలు రావడం లేనందున ఆధానిని కంపెనీతో చీకటి ఒప్పందంతో అన్ని రాష్ట్రాల్లో పాత మీటరున్ల తీసేసి స్మార్ట్ మీటర్లు బిగించాలని ఆధాని కంపెనీతో ఒప్పదం చేసుకున్నారన్నారు. పాత మీటర్ల నుండి ఎంత వాడుకుంటే అంత బిల్లు కట్టేవారని, ఇప్పుడు రాబోయే రోజుల్లో అలాంటి సౌకర్యం ఉండదని, పాత మీటర్లుస్థానంలో కొత్తస్మార్ట్ మీటరున్ల బిగిసేనత ప్రతి ఇంటి యజమాని పాత విద్యుత్ కావాలంటే ముందుగానే మన సెల్ ఫోన్‌కి రీచార్జ్ ఏ విధంగా చేసుకుంటామో అదే విధంగా మన ఇంటికి విద్యుతునత కావాలంటే స్మార్ట్ మీటర్లకు అలా రీచార్జ్ చేసుకుంటే తప్ప ఇంటికి విద్యుత్ సరఫరా రాదని, దీని వల్ల ప్రతి పేదవానికి అత్యంత భారం పడుతూ ప్రతి పేదవానికి నడి విరిచే ఇలాంటి ప్రమాదాన్ని మోడీ ఒప్పందాలు చేసుకుంటున్నారన్నారు. ఈ ఒప్పందానికి తీవ్రంగా కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని, మీరు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఇలాంటి చీకటి ఒప్పందానికి 150కోట్ల మంది కొత్త మీటరు వద్దు పాత మీటర్లే ముద్దు అని ఒకే మాట ఒకే గళం ద్వారా వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటరు ఉపసంహరించుకోకపోతే అన్ని పార్టీలని కలుపుకొని అన్ని ప్రజాసంఘాలతో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గౌస్‌పీర్, కణేకల్లు మండల సహాయ కార్యదర్శి ఎస్.బషీర్, అహ్మద్, పట్టణ సహాకార దర్శి అనిమేష్, పట్టణ ఇన్‌చార్జ్ జిఎం బాష, మైనార్టీ పట్టణ కార్యదర్శి పి.హుసేన్, మాల్యం శాఖ కార్యదర్శి చందా హుస్సేన్, తిప్పేస్వామి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగ సముద్రం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షురాలిగా మారక్క ఏకగ్రీవంగా ఎన్నిక

**పావగడ, జనవరి 16 ప్రభాతవార్త**

పావగడ తాలూకాలోని రంగ సముద్రం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షురాలిగా మారక్క ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తహశీల్దారు వరదరాజులు తెలిపారు. ఇంతకు మునుపు ఉన్న అధ్యక్షురాలు మారక్క తన పదవీ కాలం ముగియడంతో రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న అధ్యక్ష స్థానానికి గురువారం ఎన్నికలు నిర్వహించారు. గ్రామ పంచాయితీలో మొత్తం 18 మంది మెంబర్లు ఉండగా అందులో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన మెంబర్లు 8, జెడిఎస్ పార్టీ మ ద్దతుతో గెలిచిన మెంబర్లు 8, బిజెపి మద్దతుతో గెలిచిన మెంబర్లు ఇద్దరు ఉన్నారు. అధ్యక్ష స్థానానికి మారక్క ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తహశీల్దారు వరదరాజులు తెలిపారు. ఈ సందర్భంగా పిడిఓ దాదలూరి, నాయకులు నారాయణప్ప, తిప్పేఏస్వామి నరసింహనాయక, ఓబుళపతి, నీలకంఠ, రేణుక ప్రసాద్, నాగరాజు, మంజునాథ్ తదితరులు ఉన్నారు.



రంగసముద్రం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షురాలు మారక్క, ఉపాధ్యక్షురాలు భవాని

## గోరంట్ల లో...వైసీపీకి బిగ్ షాక్

### - 42 వైసీపీ కుటుంబాలు టీడీపీ లో చేరిక - గోరంట్ల మండలం రెడ్డిచేరువుపల్లి వైసిపి సర్పంచ్ వినోద్ తెలుగుదేశం గూటికి చేరిక - మంత్రి సవితమ్మ సమక్షంలో పెద్ద ఎత్తున వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు





వైసీపీ సర్పంచ్ కు కండువ వేస్తున్న మంత్రి , కారావులపల్లి వాసులకు కండువా వేస్తున్న మంత్రి

**గోరంట్ల జనవరి 16 ప్రభాతవార్త**

పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో వైఎస్ఆర్ సీపీకి బిగ్ షాక్ తగిలింది.పార్టీలోని సర్పంచ్‌తో పాటు మరికొంత మంది నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రెడ్డి చెరువుపల్లి సర్పంచ్ వినోద్ కుమార్ తో పాటు మరో 29 కుటుంబాలు వైసీపీ పార్టీవీడీ తెలుగుదేశం పార్టీలోకి చేరారు . రెడ్డిచెరువు పల్లి పంచాయతీ నుంచి.... ఇందులో భాగంగా రెడ్డిచెరువు పల్లి పంచాయతీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నరసింహారెడ్డి, ఈరప్ప, అంజనప్ప, అశ్వర్తప్ప వెంకటేశు సుధాకర్ ప్రకాష్, నిడిమామిడప్ప, సిడి వెంకటేష్, డి నిడిమామిడప్ప, కిష్టప్ప, సోమశేఖర్, అశ్వర్థప్ప, వెంకట్రాయప్ప, సుంకప్ప గారి వెంకటరాయప్ప, నారాయణప్ప, వీరప్ప, చిన్న వెంకట రాముడు, చౌడప్ప, ఉత్తరాది నిడిమామిడిప్ప, వెంకటేశు తదితరులు చేరారు. అదేవిధంగా మండలపల్లి పంచాయతీ కరావుల పల్లి గ్రామంనుండి టిడిపినాయకులు ఆధ్వర్యంలో మంత్రి సవితమ్మ సమక్షంలో 13 మంది నాయకులతోపాటు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. కరావులపల్లి గ్రామం నుంచి మండల పల్లి పంచాయతీ పరిధిలోని కరావులపల్లి గ్రామం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీరామప్ప, నారాయణస్వామి, రామ మూర్తి, కిష్టప్ప, లక్ష్మి నారాయణ, వెంకటేశు, దేవ రెడ్డి గారి బాలు రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,రామకృష్ణ, జయకృష్ణ, క్రాంతి కుమార్, గంగాధర్ తదితరులు పార్టీలో చేరారు. వారందరికీ మంత్రి సవితమ్మ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలల లోనే జరుగుతున్న అభివృద్ధిని చూసి టిడిపి వైపు ఆకర్షితులైనట్లు పార్టీలో చేరిన నేతలు చెబుతున్నారు. ప్రత్యేకించి పెనుకొండ నియోజకవర్గం ను మంత్రి సవితమ్మ ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. పార్టీలోకి వచ్చిన నేతలు, కార్యకర్తలను మంత్రి సాదరంగా ఆహ్వానించి కండువా కప్పారు. నియోజకవర్గాన్ని అందరి సహకారంతో సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. గత 5 ఏళ్లలో రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన చూసిన అనంతరం ఏర్పడిన ఎన్డీఏ 7 నెలల పాలనను ప్రజలు భేరేజీ వేసుకుంటున్నారని. ఆరు నెలలలోనే రాష్ట్రం పురోగతి దిశగా అడుగులు వేస్తుందని మంత్రి సవితమ్మ వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం భవిష్యత్తులో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని మంత్రి తెలిపారు కార్యక్రమంలో గోరంట్ల టిడిపి నాయకులు మండల కన్వీనర్ సోమశేఖర్, సీనియర్ నాయకులు బాచన్నపల్లి బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, సుబ్బారెడ్డి, ఉత్తమ రెడ్డి, వడిగేపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, పెనుగొండ మహేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి, పాలసముద్రం మనోహర్, హరీష్ రెడ్డి, గుమ్మయ్య గారి పల్లి హరి, వృషభ, తదితరులు పాల్గొన్నారు.

## కోటి 18 లక్షల రూపాయల నిధులతో రోడ్డుకు భూమి పూజ చేసిన మంత్రి సవిత

### వైద్య ఆరోగ్య కేంద్రంలో భవనాలకు, రోడ్డుకు భూమి పూజ చేసిన మంత్రి సవిత

**రొద్దం . జనవరి 16 ప్రభాత వార్త**



రోగుల దగ్గర సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి సవిత.

మండల కేంద్రమైన రొద్దం ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో 50 లక్షల రూపాయల నిధులు నల్లూరు గ్రామ చెరువు కట్ట కింద తారు రోడ్డుకు కోటి 18 లక్షల రూపాయల నిధులకు గురువారం మంత్రి సవిత భూమి పూజ లో పాల్గొన్నారు ముందుగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో భూమి పూజ కార్యక్రమం ప్రారంభించి అనంతరం ఆరోగ్య కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను పరిశీలించింది ఆరోగ్య కేంద్రంలో రోగులను భారతీయగా వైద్యులు అందుబాటులో ఉండాలని సమయానికి రాకపోగా రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తారని డయాబెటిస్ బ్లడ్ ప్రెషర్ చికిత్సల కోసం ఆరోగ్య కేంద్రానికి వస్తే ఇక్కడ ల్యాబ్ వాళ్ళు అందుబాటులో ఉండరని తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుని ఆరోగ్య కేంద్రానికి వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల కేంద్రంలో రోగులకు సరైన సౌకర్యాలు ఉండే విధంగా రూపకల్పన ఏర్పాటు చేయాలని మంత్రి సవితకు సానుకూలంగా స్పందించి ఆరోగ్య కేంద్రంలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే ఆరోగ్య శాఖ మంత్రి తో మాట్లాడి వెంటనే చర్యలు చేపడతామని రోగులకు గ్రామస్తులకు తెలియజేసింది గర్భిణీలు బాలింతలు రోజు హాస్పిటల్ కు వచ్చే రోగులు ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు సూచనలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసింది రాబోవు రోజుల్లో ఆరోగ్య కేంద్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామస్తులకు తెలియజేసింది అనంతరం నల్లూరు గ్రామం చెరువు కట్ట కింద తారు రోడ్డుకు కోటి 18 లక్షల రూపాయల నిధులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టింది నెల్లూరు గ్రామంలో మంత్రి సవితకు గ్రామస్తులు తెదేపా నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

**అనంతపురం కలెక్టరేట్ జనవరి 16 ప్రభాతవార్త**



అనంతపురంలోని నీలం సంజీవరెడ్డి మైదానంలో గురువారం ఉదయమే ప్రారంభమైన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహధారుడ్య పరీక్షలు .జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ దగ్గరుండి సిసికెమేరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షలు పారదర్శకంగా కొనసాగేలా చర్యలు చేపట్టారు.ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా... సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా దేహధారుడ్య పరీక్షలు నిర్వహించారు. ఎత్తు, ఛాతి కొలతలు అనంతరం 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు మరియు లాంగ్ జంప్ పరీక్షలలో పాల్గొన్న పురుష అభ్యర్థులు. ఉద్యోగాలు ప్రతిభ ఆధారంగా మాత్రమే వస్తాయని ... ఎట్టి పరిస్థితుల్లోను దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అభ్యర్థులకు తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ .ఈనెల 8,9,10 తేదీలలో జరగాల్సిన దేహధారుడ్య పరీక్షలు ఈనెల17,18 మరియు 20తేదీలలో నిర్వహిస్తున్నా మన్నారు. అప్పీలు అభ్యర్థులు ఈనెల 21 న హాజరు కావాలన్నారు.

## బళ్లారిలో ఉప లోకాయుక్త న్యాయమూర్తి వీరప్ప భేటీ...

**బళ్లారి, జనవరి16, ప్రభాతవార్త;**

కర్ణాటక ఉప లోకాయుక్త న్యాయమూర్తి బి.వీరప్ప గురువారంనాడు బళ్లారిలో వివిధ చోట్ల ఆకస్మిక భేటీ చేసి పరిశీలన జరిపారు. ఉదయం 6 గంటలకే స్థానిక ఏపీఎంసీ వ్యవసాయ మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ తిష్ట వేసిన సమస్యలపై దృష్టి సారించారు. ఈ సందర్భంలో అక్కడి రైతులతో మాట్లాడుతూ ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. ఇదే సందర్భంలో వర్తకులతో మాట్లాడారు. ఏపీఎంసీ అధికారుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. అనంతరం వేణివీరాపుర వద్ద గల చెత్త సేకరణ డంపింగ్ యార్డును సందర్శించి పరిశీలన జరిపారు. సేకరించిన చెత్తను ప్రాసెసింగ్ చేయాల్సిందిపోయి ఎక్కడి వ్యర్థాలు అక్కడే గుట్టలుగా పడి ఉండడంతో బళ్లారి మహానగరపాలికె అధికారుల్ని పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చెత్త ప్రాసెసింగ్ యూనిట్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదని, ఇలా ఉంటే చుట్టుపక్కల పరిసరాలు కాలుష్యమయం అవుతుంది కదా అని ప్రశ్నించారు. వెంటనే చెత్తను ప్రాసెస్ చేసే కార్యాన్ని చేపట్టాలని ఆదేశించారు. 80 ఎకరాల విస్తీర్ణంలో బృహత్ ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంటులో సుమారు 18 సంవత్సరాలుగా సరిగ్గా నిర్వహణ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్లాంటులో మట్టిని పరీక్ష చేయించాలని, రైతులకు ఆ ఎరువును పంపిణీ చేయడం ద్వారా తోటల పెంపకానికి అనువుగా ఉండేలా చూడాలని చెప్పారు. అనంతరం ఆయన మహానగరపాలికె కార్యాలయాన్ని సందర్శించి అక్కడి వివిధ శాఖల ఫైళ్లు, ఇతర రికార్డులు పరిశీలన జరిపారు. పాలికె కార్యాలయం అధికారులు, సిబ్బంది హాజరు పుస్తకాలు పరిశీలించారు. అనంతరం బళ్లారి తాలూకా తహసీల్దార్ కార్యాలయంలో భేటీ చేసి కార్యాలయంలో హాజరైన సిబ్బంది, వారు చేస్తున్న పనులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, ఏడీసీ మహమ్మద్‌జుబేరా, అసిస్టెంట్ కమిషనర్ పి.ప్రమోద్, ఏఎస్పీ నవీన్‌కుమార్, సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా లీగల్ సెల్ ప్రాధికారం మెంబర్ సెక్రటరీ రాజేష్ ఎన్.హొసమనె, లోకాయుక్త జిల్లా ఎస్పీ సిద్ధరాజు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోకులం షెడ్డు ను ప్రారంభించిన మంత్రి సవిత

**రొద్దం. జనవరి 16 ప్రభాత వార్త**



గోకులం షెడ్డు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

మండల కేంద్రమైన రొద్దంలో (వి ళి ని బి ళీ) పథకంలో చెన్నకేశవులకి మంజూరైన గోకులం షెడ్డును గురువారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మంత్రి సవిత మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రైతులకు మరిన్ని గోకులం షెడ్లను రైతులకు మంజూరు చేయిస్తామని వారు పాడి ఆవులను తెచ్చుకుని వారి కుటుంబ పోషణ (జీవనోపాధి) మెరుగుపరచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా సీనియర్ నాయకులు యువ నాయకులు ఎంపీడీవో తాసిల్దార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన విదేశీ భక్తుల సంగీత విభావరి





**పుట్టపర్తి రూరల్ జనవరి 16 ప్రభాతవార్త**

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో డేర్ టు బి డివైన్ అనే థీమ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మరియు పీజీ దేశాలకు చెందిన యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సేవా సంస్థల యోజన కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ ప్రారంభ ఉపన్యాసాన్ని ప్రసంగించారు. ఈ ఉపన్యాసంలో భగవాన్ మరియు అతని భక్తుల మధ్య ఉన్న శాశ్వతమైన బంధానికి నేటి సదస్సు ప్రతి కాని తెలిపారు. భగవాన్ యొక్క అపరిమితమైన ప్రేమ వలన 70 కంటే ఎక్కువ మంది భక్తులు భౌతికంగా బాబాను చూడనప్పటికీ ఈ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ పరిధిలోని జోన్ 3 యువకులచే సంగీత గాన కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో విదేశీ భక్తులతో పాటు సాయి యువకులు సేవాదళ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు చాబాల చెన్నకేశవస్వామి ఆలయ హుండీ లెక్కింపు

### - సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలోగల చెన్నకేశవస్వామి ఆలయ హుండీను ఈనెల 18వ తేదీన శనివారం ఉదయం 11 గంటలకు భక్తులు, గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కించడం జరుగుతుందని సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపుకు వచ్చే భక్తులు పంచె, పై పంచె ధరించి పాల్గొనాలని సూచించారు.

03ATP16_03ATP16.qxd 16-01-2025 PM 10:23 Page 1



## అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం

- మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ



మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మను సన్మానిస్తున్న దృశ్యం

**పామిడి, జనవరి 16 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్నివర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారాధ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని సంతమార్కెట్‌కు చెందిన టిడిపి కార్యకర్తల తన సమీప బందువు చిరంజీవి గృహానికి విచ్చేసిన మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ ఆ సామాజికి వర్గానికి చెందిన వారితో సమావేశం అయ్యారు. ఎస్సీలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ఎస్సీ కార్పోరేషన్ నిధులను పక్కదారి మల్లించి కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి అమలు చేస్తున్న పథకాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. మాలలను అభివృద్ది పథంలో నడిపిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం మాల కార్పోరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, నాయకులు రాచేపల్లి శ్రీనివాసులు, మస్తాన్, యుగంధర్, హనుమేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి కృషి

టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



కార్యకర్తను పరిమర్శిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, జనవరి 16 ప్రభాతవార్త**

ఎన్డీఏ కూటమి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తామని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి టిడిపి ఇన్‌చార్జ్ గ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని 4వ వార్డులో పక్షవాతంకు గురైన టిడిపి కార్యకర్త ఓబులేసు (ఆరెంజ్)ను గురువారం పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యకర్తలకు ఎళ్ళవేళలా అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. ఎన్నికల్లో మమ్మల్ని ఆధరించి పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ తగిన న్యాయం చేస్తామని గుమ్మనూరు ఈశ్వర్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ, యువజన విభాగం నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 24 పొట్టేలు పిల్లలు మృతి



కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె పిల్లలు

**శింగనమల, జనవరి 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కర్రి సూరినారాయణ, తన 24 పొట్టెళ్లపిల్లలను పెద్దకుంట్లలో గొర్రెల దొడ్డిలో వదిలి గొర్రెలను మేతకు తీసుకెళ్లే వాడు. గురువారం రోజులాగే గొర్రెలను మేతకు తీసుకెళ్లిన సూర్యనారాయణ సాయంత్రం తిరిగి వచ్చే సమయానికి కుక్కలు 24 పొట్టేళ్ల పిల్లలను కొరికి వేసినట్లు ఆయన తెలిపారు. దాదాపు 1.50లక్షలు నష్టం వాటిల్లినట్లు గొర్రెల కాపరి తె లిపారు. రెక్కాడితేకాని డొక్కాడని తనకు ఇటువంటి సంఘటనజరగడం దురదృష్ట కరమని ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా ఆదుకవోఆలని గొర్రెల కాపరి సూర్యనారాయణ వేడుకున్నారు.

## అడిగిన వారందరికీ ఉపాధి పనుల కల్పన

- ఎంపిడిఓ నిర్మలాకుమారి



**శింగనమల, జనవరి 16 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఈ నెల 20వ తేది సోమవారం నుంచి ప్రతి గ్రామంలో అడిగిన వారందరికీ ఉపాధజ పనులు కల్పిస్తామని ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. గురువారం ఆమె ఏపిఓ శ్రీదేవితో కలిసి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు మొదలు పెట్టినట్లు కూలీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. 2వేల జాబుకార్డులు 100 రోజులు పూర్తి చేయడం లక్ష్యంగా పని కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

## బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం

**నార్పల,జనవరి16 ప్రభాతవార్త**



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

రెండు కిడ్నీళ్లు దెబ్బతిని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాల్య మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. నార్పల మండల కేంద్రం ఉయ్యలకుంట కాలనీకి చెందిన తలారి పుల్లయ్యకు రెండు కిడ్నీలు వ నిచే య క పోవ డం తో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ఈ పరిస్థితిలో ఆయన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుసుకున్న 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అతని కుటుంబాన్ని ఆదు కోవడానికి ముందుకు వచ్చారు. గురువారం రోజు బాధిత కుటుంబాన్ని కలిసి పుల్లయ్యకు రూ.63,000 ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల కన్వినర్ గంజికుంట రామకృష్ణ, యల్లనూరు లక్ష్మి నరేష్, ధనుంజయ్ నాయక్, షేక్ దావుద్, గంటా ప్రకాష్, లడ్డు అన్సర్ భాష, రామాంజనేయులు తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**శింగనమల, జనవరి 16,ప్రభాత వార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని శింగ గనమల యస్ఐ విజయ్ కుమార్ హెచ్చరించారు గురువారం ఆయన మండల పరిధిలోని తరిమెల గ్రామం లో ప్రజలతో మాట్లాడుతూ మద్యం తాగడం వలన జరిగే అనర్థాలను. ఆర్థిక ఇబ్బందులపై వారికి అవగాహన కల్పించారు. శాంతి భద్రతల విషయంలో విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలి అని. డ్రైవింగ్ లైసెన్స్ ,ఆర్ సి కలిగి ఉండాలని తెలిపారు.

## ఎమ్మెల్యేకి సిపిఐ నాయకుల వినతిపత్రం



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**నార్పల,జనవరి16. ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి నార్పల మండలంలో పర్యటించిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు ఆమెకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా నార్పల మండల కేంద్రంలో నిర్మించిన కస్తూరిబాయ్ గాంధీ కాలేజ్ పూర్తి అయి నాలుగు సంవత్సరాలు గడిచాయి. నిరుపేద కుటుంబాల ఆడపిల్లలకు ఉన్నత విద్య అందించే దుకు కాలేజ్ నిర్మించి నప్పటికీ, ప్రారంభం ఆలస్యం కావడం నిరుత్సాహకరమని సిపిఐ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలేజ్ ప్రారంభం జరిగితే అనేక మంది విద్యార్థినులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ప్రధాన సమస్యలపై దృష్టి సారించి స్పీడ్ బ్రేకర్లు ఎంపీడీవో కార్యాలయం నుండి నార్పల క్రాసింగ్ వరకు స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే ఏర్పాట్లు చేయాలని కోరారు. కూతలేరు బ్రిడ్జి సైడ్ కాలువ నిర్మాణం నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై త్వరగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, సహాయ కార్యదర్శి రమేష్, సూరి తదితరులు పాల్గొన్నారు. నాయకులు కాలేజ్ ప్రారంభం తదితర సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు.

## నాగులకట్ట నిర్మాణానికి స్థలం కేటాయించండి



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సర్పంచు శ్రీనివాసురెడ్డి

**బుక్కరాయసముద్రం జనవరి 16 ప్రభాతవార్త**

చెదుళ్ళ గ్రామంలో సర్వేనంబర్ 44లో 10 సెంట్లు మిగులు భూమి ఉంది అందులో నాగులకట్ట నిర్మాణానికి స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని బుక్కరాయసముద్రం మండల తహాశీల్దార్ కు గురువారం గ్రామ సర్పంచు శ్రీనివాసురెడ్డి తోపాటు గ్రామ పెద్దలు చర్చించి నాగులకట్ట గ్రామంలో లేదని నాగులకట్ట గ్రామస్తులకు ఎంతో అవసరమని తీర్మానించడం జరిగింది, సంబందిత రెవెన్యూ అదికారులు స్థలాన్ని పరిశీలించి నాగులకట్ట నిర్మానానికి అనుమతి ఇవ్వాలని అర్జీద్వారా తెలియజేయడం అయింది. అనంతరం తహాశీల్దార్ స్థలాన్ని పరిశీలించి నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు శ్రీనివాసురెడ్డి తోపాటు గ్రామస్తులు నాగలింగారెడ్డి, పి.నారాయణరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, అశ్వర్థరెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లప్ప పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు విజయసాయికి మొదటి బహుమతి

**అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 16 ప్రభాతవార్త**

శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధాత్మిక పీటం పిటాపురం అనుబంధ సంస్థ డా.ఉమర్ ఆలీషా సాహితి సమితి భీమవరం నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల వ్యాసరచన పోటి (ఆలీషా రచనలు బర్హిని దేవి పద్య కావ్యం) లలో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్ర స్థాయిలో 250 మందికి పైగా పాల్గొనగా అనంతపురం నగరానికి చెందిన సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ కు మొదటి బహుమతి లబించినది అని ఆ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు టి.మురళీకృష్ణ తెలిపారు. జనవరి 23వ తేది భీమవరం లో నిర్వహించబడు సాహిత్య సభలో డా.ఉమర్ ఆలీషా చేతుల మీదుగా జ్ఞాపికను, ప్రశంస పత్రాన్ని అందుకోన్నున్నారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ అనంతపురం ఉమర్ ఆలీషా సాహితి సమితి జిల్లా అద్యక్షులు రియజుద్దిన్ ప్రోత్సాహం తో, సహకారంతో ఈ బహుమతి లభించిందని అంతే కాకుండా అనంతపురం శాఖ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని ఆయన తెలిపారు.

## ఏఎస్‌ఏ బాలికల ఎక్స్‌పోజర్ టోర్నమెంట్

- అవకాశాలను సద్వినియోగం చేసుకోండి విశాల ఫెర్రర్



క్రీడాకారులతో విశాల ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 16,ప్రభాతవార్త**

అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమీలో ఏఎస్‌ఏ కప్ టోర్న మెంట్ ప్రారంభోత్సవ కార్య క్రమానికి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్ ముఖ్య అతిధిగా హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. అనంత పురంలో చాలా మంది బాలికలు మరియు దక్షిణ భారత దేశంలో నలుముల నుండి క్రిడాకారుల హాజనైనారు. ఈ రోజు జరిగిన మ్యాచ్‌లలో ఏఎస్ఏ, ఎమ్ ఎస్‌కే ఆకాడమి, కోచింగ్ బియాండ్ మరియు మయుకా ఆకాడమీ జట్టు గెల చాయి. మయూఖా అకాడమీ ఒంగోల్ జట్టు కర్నూల్ డిసిఎ పై 6 పరుగులు తేడాతో విజయం సాధించింది. ఏఎస్ఏ అనంతపురం జట్టు చిత్తూరు డిసిఏపై 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఎఎస్‌కే అకాడామీ హైదరాబాద్ జట్టు ఏఎస్ఏ బిఆర్ జట్టుపై 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. కోచింగ్ బియాండ్ చెన్నైజట్టు 3 ఎవి అకాడమీ జట్టుపై 49 పరుగులతో గెల చింది. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ డైరెక్టర్ పి.సాయి కృష్ణ, 3ఏవి విజయవాడ హరికృష్ణ, మయూకా అకాడమీ వెంకటేశ వ్ర్‌రెడ్డి, కోచ్‌లు ఆర్.కుమార్, కె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

**అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త**




మాట్లాడు తున్న డీఈఓ ప్రసాద్‌బాబు

విద్యా సంవత్సరం 2025-26 జవహర్ నవోదయ విద్యాలయ సమితి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 7987 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా అందులో బాలురు 4556 కాగా, బాలికలు 3431 మంది ఉన్నారు. అనంతపురం జిల్లా నుంచి 15 పరీక్షా కేంద్రాలు నిర్వహిం చగా, శ్రీ సత్యసాయి జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఈనెల 18న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. పరీక్షలు పకడ్బందీగా జరపాలని జిల్లా విద్యా శాఖ అధికారి యం.ప్రసాద్‌రాబు, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ హెచ్.గోవిందనాయక్, ప్రిన్సిపాల్ నాగరాజ్, అనంతపురం ఉపాధ్యాయ భవ నంలో నిర్వహించిన సమావేశములో చీఫ్ సూపరింటెండెంట్, సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్‌లకు సూచించారు. అలాగే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే హాజరు కావాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో ఆర్డిఓ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డిఓ వివిఎస్ శర్మ

**కదిరి, జనవరి 16 ప్రభాతవార్త**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డిఓ వివిఎస్ శర్మ పేర్కొన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత అవగాహన ప్రచార వాహనాన్ని ఆర్టిఓ జె.శ్రీనివాసులు, డిఎస్పీ శివనారాయణస్వామిల ఆధ్వర్యంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. జాతీయ భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవని ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్న తిరిగి రాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చున్నారు. దేశంలో జనాభా ఎక్కువ అని, ఉన్న మౌలిక సదుపాయాల్లో ఎలా భద్రతగా ఉండవచ్చున్న అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. డిఎస్పి శివనారాయణ స్వామి, ఆర్‌టిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వ తేది వరకు జాతీయ రహదారి మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 17వ తేది నుంచి రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్చంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్స్ ఇన్‌స్ట్రక్టర్ స్, రిటైర్డ్ ఆర్టిసి సిబ్బందితో వాలెంటీర్లు గుర్తించి వారు శజక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 18 నుంచి 21 వరకు మద్యం సేవించి వాహనం నడపడం అతివేగం నడిపే వాహనాలను స్పీడ్ గన్‌తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్టు లేకుండా వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ తదితర యాక్టివిటీలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఒక్కొక్క యాక్టివిటీపై ప్రయాణికులకు ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల అధికారి బిఎస్ఎం వర ప్రసాద్, రూరల్ సిఐ పి.నాగేంద్ర, డ్రైవింగ్ స్కూల్ యజమానులు, వాహనదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ కోర్సులు



శిక్షణపై అవగాహనను అడిగి తెలుసుకుంటఉన్న జిల్లా అధికారి సంపూర్ణమ్మ

**నల్లచెరువు, జనవరి 16 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి ఏపి మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్ రాణాప్రతాప్ నాయక్ విద్యార్థులకు పది రోజులపాటు శిక్షణ కోర్సులకు అనుమతించారు. వారికి ఇష్టమైన శిక్షణ కోర్సుల పరంగా కదిరి టివిఎస్ షోరూం, సుజికి షోరూంల నందు ఐటిఐటి ఇఎస్ ఒకేషనల్, ట్రైనర్ బి.జ్యోత ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కోర్సులను ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి జనరల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి సంపూర్ణమ్మ, విసి మధు, మనోహర్‌లు హాజరై విద్యార్థుల పట్ల శిక్షణ కోర్సులను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి అమూల్యమైన సలహాలు, సూచనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన అన్నదాన కార్యక్రమాలు

**ఓబుళదేవరచెరువు, జనవరి16, ప్రభాత్తవర్త**



ధన్యవాదాలు తెలియజేస్తున్న పచ్చా

మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో గురువారం అన్నదానం కార్యక్రమం ముగిసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. నవంబర్ 16 నుండి జనవరి 16 అన్నదానం కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నవంబర్ లో కార్తీక మాసం ప్రారంభం నుండి మధ్యాహ్నం, రాత్రి వేళల్లో వందలాది మంది భక్తులకు అన్నదానం భిక్ష ఏర్పాటు చేసిన దాతలకు, నవరాత్రి, రథోత్సవ ఉత్సవ కార్యక్రమాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన దాతలకు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఐ ని కలిసిన జిల్లా దళిత నాయకుడు



ఎస్,ఐ కి పుష్పగుచ్చం ఇస్తున్న నాయకులు

**తలుపుల,జనవరి16.ప్రభాతవార్త**

స్థానిక మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నందు సిపిఐ అనుబంధ సంస్థ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్‌బాబు ఎస్,ఐ నరసింహుడుకి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాపూర్వకంగా కలిసాడు. ఐస్.ఐ సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు హసాన్, మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఎల్, వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి విరాళం



గుడి కమిటి సభ్యులకు విరాళాన్ని అందచేస్తున్న దృశ్యం

**తలుపుల,జనవరి16,ప్రబాతవార్త**

మండలపరిదిలోని నూతనకాల్వ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల గుడికి టీడీపి నాయకుడు మేడా శంకరవీరప్రసాద్ రూ.20వేలు విరాళాన్ని గుడి కమిటి సభ్యులకు అందచేశారు. గుడి నిర్మాణానికి విరాళాన్ని అందించిన దాతకు గుడి కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓబుళరెడ్డి, రాజా, చక్ర, బాబ్‌జాన్, రామచంద్ర గుడి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయం వద్ద గురువారం రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నపురెడ్డి రామలక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త చిన్నపురెడ్డి సాంబశివారెడ్డి, కుమారులు చిన్నపురెడ్డి రామేశ్వర్‌రెడ్డి, చిన్నపురెడ్డి లక్ష్మీనాథ్‌రెడ్డి, కోడలు చిన్నపురెడ్డి అపర్ణ, మనవడు చిన్నపురెడ్డి షణ్ముఖ్‌దేవాంష్‌రెడ్డి, కుమార్తెలు అనసూయ, సుశీల, పార్వతీ, అల్లుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**యల్లనూరు, జనవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధిపై గురువారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తన, డిపిఎంఓ రామచంద్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్‌సిడిసి కార్యక్రమం ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 2వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు గ్రామాల్లో ఎల్‌సిడిసి సర్వే ఎలా నిర్వహించాలి ఇంటింటి సర్వే ఎలా చేయాలి అనుమానిత వ్యాధిగ్రస్తులను గుర్తించడం వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో లభించే ఉచిత చికిత్స తదితర విషయాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మినారాయణమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్.రాము, ఎస్.విజయలక్ష్మి, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చోరీలు



క్లూస్ టీం బృందం వేలిముద్రలు సేకరిస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, జనవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నవడుగూరు గ్రామానికి చెందిన బోయ హనుమంతు అనే వ్యక్తి ఇంటిలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించి బీవారులో వున్న రెండున్నర తులాల బంగారం గొలుసు, 20 వేల రూపాయల నగదు అపహరించారు. అదేవిధంగా పెద్దవడుగూరు గ్రామంలోని గంగిరెడ్డి అనే వ్యక్తి ఇంటిలో తాళాలు పగులతొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీవారులోని 35 గ్రాముల బంగారం ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు, 10 వేల రూపాయల నగదు దొంగతనం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆంజనేయులు క్లూస్‌టీం, డాగ్‌స్కాడ్ రప్పించి ఆయా గ్రామాల్లో చోరీలు జరిగిన ఇళ్లను పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా గుర్జారీ సుబ్బరాయుడు



నియామక పత్రం అందుకుంటున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 16 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షునిగా గుర్జారీ సుబ్బరాయుడును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల రిటర్నింగ్ ఆఫీసర్ సాకే శివశంకర్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ జాతీయ భావాలతో భారతీయ జనతాపార్టీలో చేరి జిల్లా రజక సెల్ కన్వీనర్‌గా పనిచేసినట్లు తెలిపారు. మండల అధ్యక్షునిగా ఎంపిక కావడానికి కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అందరిని కలుపుకుని మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, అనంతపురం రజక సెల్ చైర్‌పర్సన్ రామాంజి, ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి గంగాధర్, గౌతం, మాజీ ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్, బొంత రామాంజనేయరెడ్డి, రామశేఖర్, హరినాథ్‌రెడ్డి, భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

**యాడికి, జనవరి 16 ప్రభాతవార్త**

యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఓ అనాధ మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. స్థానికులు ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బందార్లపల్లి విఆర్ఓ రవితేజ యాడికిలోని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వేడుకాపురం ఫౌండేషన్ సభ్యులకు అంత్యక్రియలు చేయాలని కోరడంతో ఈ అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఫౌండేషన్ సభ్యులు యాడికి నుండి బందార్లపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహానికి అంత్యక్రియల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రవితేజ, ఏఎస్ఐ గోవిందనాయక్, సచివాలయం సిబ్బంది, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధృవనారాయణ, సభ్యులు బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, టి.లక్ష్మికాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో నకిలీ రిపోర్టర్లు

**తాడిపత్రిటౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

మేము రిపోర్టర్లమంటూ దొంగ ఐడికార్డు చూపిస్తూ వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇరువురు నకిలీ రిపోర్టర్లను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా వున్నాయి. చిన్నబాబు అలియాస్ సురేష్, తిమ్మాదాసులు ఓ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థకు చెందిన దొంగ ఐడెంటిటీ కార్డు చూపిస్తూ మేము రిపోర్టర్లమంటూ చెప్పుకుని చుక్కలూరు గ్రామం వద్ద బొరుగుల బట్టీలో ఒక వ్యక్తిని భయపెట్టి డబ్బులు సైతం వసూలు చేసినట్లు ఆరోపణలు వున్నాయి. ఈ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకుని ఎట్టకేలకు ఆ నకిలీ రిపోర్టర్లను రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నకిలీ రిపోర్టర్ల పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది.

# అనంత మిత్ర భూముల రీ సర్వే సమస్యల ఫోన్ ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

- సచివాలయాల్లోని మీ సేవలను ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఫోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 16 ప్రభాతవార్త**

అనంతపురం రేడియోస్టేషన్‌లో గురువారం ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని భూముల రీ సర్వే సమస్యల అంశంపై సర్వేశాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ రైతులకు సూచనలు సలహాలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగుచేస్తున్న రైతులు, భూమి పొందినటువంటి రైతులు అందరూ మీ సచివాలయం పరిధిలో వివిధ సేవలు ప్రభుత్వం అందుబాటులో పెట్టారని, మీకు ఏ విధమైన సమస్యలున్నా సచివాలయాల్లోని మీసేవ ద్వారా అప్లై చేసుకుని తద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మండలం యలమకూరు గ్రామానికి చెందిన నారాయణస్వామి 47 బి సర్వేనెంబర్‌కు చెందిన 2.87 సెంట్ల భూమి 1962 నుండి మా తండ్రిగారు ఆదీనంలో వుండేదని 1995లో ఉపాధి కోసం బెంగుళూరు ప్రాంతాలకు వెళ్లడం జరిగిందని 2014లో మా భూమిని వేరొకరి పేరుపైన పాసుబుక్కు చేపించుకోవడం జరిగిందని ఈ విషయం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంత వరకు స్పందించలేదని తెలిపారు. దీనికి సంబంధించి కలెక్టర్ స్పందిస్తూ మీ వద్ద పట్టా లేని కారణంగా అధికారులు దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయారని దీనికి సంబంధించి మీ వద్ద వున్నవుంటి ఆధారాలను తీసుకుని వస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కంబదూరు మండలం మల్లేనిపల్లి నుండి రామాంజనేయులు తమ భూమిని నాగన్న, హనుమంతప్ప ఎకరా భూమిని ఆక్రమించారని మాకు న్యాయం చేయాలని పొలానికి వెళ్లేందుకు దారి లేక ఇబ్బంది పడుతున్నామని పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ మీరు తెలియచేసిన విషయాన్ని ఫోన్ నెంబర్ నమోదు చేయడం జరిగిందని దీనిపై వెంటనే తహాశీల్దార్, ఆర్డీఒలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనల మేరకు మీ భూమి ఇప్పించేందుకు కృషి చేస్తామని రోడ్డుకు సంబంధించిన విషయాన్ని కూడా తహాశీల్దార్ పరిశీలించి చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. తాడిపత్రి మండలం యానాసిరెడ్డి మాట్లాడుతూ దోమ్మలపూడి రెవెన్యూ గ్రామంలో భూమి వుందని రీ సర్వేలో 25సెంట్ల వరకు భూమి తగ్గిందని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ మండల సర్వేయర్ కానీ తహాశీల్దార్ కానీ ఒక దరఖాస్తు చేసుకోవాలని తద్వారా వారు మరలా రీ సర్వే చేపట్టడం జరుగుతుందని మీ వద్ద పత్రాల్లో వున్నటువంటి లెక్కల ప్రకారం భూమిని మీకు ఈ సర్వే ద్వారా చూపెట్టడం జరుగుతుందన్నారు. బుక్కరాయసముద్రం మండలం సిద్ధరామపురంకు చెందిన బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ వెటర్నరీ ఫామ్ కొరకు రైతుల వద్ద నుండి 75 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని, దానికి ప్రత్యామ్నాయంగా మొత్తం భూమిని మాకు కేటాయించిందని 65 సంవత్సరాలుగా భూమిని అనుభవిస్తున్నామని దీనికి సంబంధించి ఎటువంటి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వలేదని దీనికి పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనికి సమాధానం ఇస్తూ మీసేవ ద్వారా పట్టా పాసుపుస్తకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మీరు దరఖాస్తు చేసుకున్న అర్జీ సంబంధిత తహాశీల్దార్ కార్యాలయానికి వెళుతుందని వారు నీకు పట్టాదారుపాసుపుస్తకం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. కావునా జిల్లాలోని ప్రతి ఒక రైతు సచివాలయాల్లో మీసేవ ద్వారా వివిధ రకాల సేవలు అందుబాటులో వున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల భూ సమస్యలతో ఇబ్బంది పడకుండా అధికారులంతా కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సర్వే, రెవెన్యూశాఖ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్లనాయక్, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, అనంతపురం ఆకాశవాణి డైరెక్టర్ నాగేశ్వరరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**నార్పల,జనవరి16, ప్రభాతవార్త**

నార్పల మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీలో ..11 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీ.సీ మురికికాలువ పనులను శింగనమల నియోజ కవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పరిశీలించారు.కాలువ నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.అలాగే ప్రజలు చెత్తను కాలువల్లో వేయొద్దని ఆదేశించారు. కాలువ నిర్మాణం ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. గాంధీజీ విగ్రహ స్థాపనకు స్థలపరిశీలన గురించి నార్పల మండలకేంద్రంలోని కూతలేరు బ్రిడ్జి సమీపం లో మహాత్మా గాంధీ విగ్రహ స్థాపనకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్థల పరిశీలన చేశారు. అనంతరం కూతలేరు వంకను పరిశీలించిన ఎమ్మెల్యే వంకలో పెరిగిన పిచ్చిమొక్కలు,చెత్త చెదారాలను తొలగించి, శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచడం అవసరమని ఎమ్మెల్యే తెలిపారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 16, ప్రభాతవార్త**

ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లు సిడి పనులు ప్రారంభించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పిడి, ఎన్‌హెచ్, ఎన్‌హెచ్‌ఎఐ రైల్వేలు, ఆర్అండ్‌బి, అటవీ శాఖ, చిన్న నీటిపారుదల, భూ సేకరణ, పలు అంశాలపై సమీక్షించారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఫారెస్ట్ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 716జి అనుబంధాలు, పెండింగ్ సమస్యల ను ఒక వారంలోపు పరిష్కరించాలి. భూ సమస్యపై ఎలాంటి సందేహాలు ఉన్న జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించు కోవాలని తహాశీల్దార్లను ఆదేశించారు. చాగలేరు గ్రామ పౌరులతో మాట్లాడి భూగర్భ మార్గాన్ని క్లియర్ చేయాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. ప్యాకేజీ 2,2.7 కి.మీ అటవీ భూమి పనుల పురోగతి అవసరం మరియు క్లియర్ చేయవలసిన మొత్తాన్ని స్కేనరైజ్ చేస్తుంది. ఎన్‌హెచ్‌ఎఐకి లేఖరాయలని, ఎవరికి చెల్లించాలో స్కేనరైజ్ మొత్తాన్ని స్పష్టత తీసుకొని ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు ప్యాకేజీ3 వచ్చే వారం మొత్తం టవర్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలన్నారు. ముదిగుబ్బ తహాశీల్దార్ లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ముందుగా ధరలను నిర్ణయించి జాబితాను సమర్పించాలి. లైన్ షిఫ్టింగ్ వివరాలను సమర్పించాలి. ఎన్‌హెచ్ 342 ప్యాకేజీ 1, ప్యాకేజ్ 2 సమీక్షించారు సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు జారీ జేశారు. ఈ సమావేశంలో పెనుగొండ ఆర్డీఓ ఆనంద్, ఎన్‌హెచ్ పిడి అశోక్ రెడ్డి, డిఈ గిద్దయ్య, నేషనల్ హైవే మేనేజర్ ముత్యాలరావు, ఏపీ మైన్స్ అధికారి పెద్దిరెడ్డి, భూసేకరణ విభాగం అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి చంద్రబాబు - మంత్రి సవితమ్మ

- రైతు సంక్షేమం కోసం పాటుపడతాం - గోకులం షెడ్లు, రైతు సేవా సంఘం ప్రారంభం



చాలుకురు సభలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి జనవరి16 ప్రభాతవార్త**

రైతుల అభివృద్ధి కోసం సంక్షేమ కోసం పాటుపడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చాలుకూరులో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లు, రైతు సేవా సంఘం సొసైటీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి లబ్ధి అందలేదని, రైతులకు అందవలసిన సంక్షేమ పథకాలన్నీ ఆపివేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మోటార్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ నేషనల్ తొలగిస్తామని మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడు గెలిచిన వెంటనే వాటిని అమలు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రైతుల కోసం పొలం పిలిచింది, రెవెన్యూ సదస్సులు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని 45 రోజులలోపు పరిష్కరించే అవకాశాన్ని కల్పించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. త్వరలోనే రైతులకు డ్రిప్, స్ప్రింకర్లు కూడా పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. చాలకూరులో ప్రస్తుతం ఉన్న రైతు సేవా సంఘం ఏడిబి బ్యాంక్ పరిధిలో ఉందని, దానిని తొలగించి ఏడిసిసి బ్యాంకు కు కన్వర్ట్ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం సొసైటీలో ఐదు కోట్ల మెదక్ అప్పు ఉందని దానిపై ఉన్నతాధికారులు చర్చించి దాన్ని వన్ టైం సెటిల్మెంట్లో సెటిల్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల కోసం అందజేస్తున్న గోకులం షెడ్లను ప్రతి రైతు సభ్యులను చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అంత మంత్రిని నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ డివి ఆంజనేయులు, నాయకులు భాను కీర్తి వెంకటరాముడు, సంజీవరెడ్డి, రామకృష్ణ, వెంకటేశు,రామాంజనేయులు, చాకర్లపల్లి శ్రీరాములు, సర్పంచ్ నరసింహులు, పట్టణాధ్యక్షుడు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న మంత్రి సవితమ్మ

# మెగా రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయండి

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జనవరి 16 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా 18-1-2025న శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం ఉదయం 8:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తామన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుంటామన్నారు. ఫంక్షన్ హాల్‌లో జరిగే మెగా రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ, ఎన్డీయే కూటమి కుటుంబ సభ్యులు నాయకులు, కార్యకర్తలు అనుబంధ విభాగాల నాయకులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

# పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ల ఏర్పాటు

- హార్వర్డ్ వరల్డ్ రికార్డులో నమోదు
- అనంతపురం అనిల్‌కుమార్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



అనిల్‌కుమార్‌ను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 16 ప్రభాతవార్త**

పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేసి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్సులో నమోదు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం అనిల్‌కుమార్ పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేయగా యూకే (లండన్)కు చెందిన హార్వర్డ వరల్డ్ రికార్డ్సులో నమోదు కాగా అందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను అందించగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్నలను అనంతపురం అనిల్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పక్షులను రక్షించడానికి మానవ నిర్మిత గూళ్లు చేయడం గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంధ సంస్థ అనంతపురం అనిల్‌కుమార్ మాట్లాడుతూ అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ల ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయమై యూకె (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్సుకు గత ఏడాది సెప్టెంబర్‌లో దరఖాస్తు చేయగా ఆ సంస్థ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలించి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ క్రాస్ చెక్ చేసుకుని రికార్డ్సు నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి హార్వర్డ్ వరల్డ్ సర్టిఫికెట్‌ను సంస్థ తాజాగా అందించడం జరిగిందని గురువారం కలెక్టర్‌ను కలిసి ఈ విషయాన్ని తెలియచేయగా జిల్లా కలెక్టర్ అభినందించారని ఇందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఎక్కడా లేని విధంగా కొబ్బరికాయతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్లను ఏర్పాటు చేయడం జరగగా ఇందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని తెలిపారు. అలాగే ప్రతి ఇంటి ఒక చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా అనే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# వడ్డెర్ల సమస్యలు పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్‌కు వినతించి వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు

**పుట్టపర్తి, జనవరి 16, ప్రభాతవార్త**

ఎన్నో యేళ్ళుగా వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వడ్డెర్ల అభివృద్ధికి చేయూత నివ్వాలని వడ్డెర్ల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్‌కు వినతించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న ఆధ్వర్యంలో కలెక్టర్ చెంబర్లో గురువారం కలెక్టర్‌ను కలుసుకొని తమ సమస్యలు వినతిపత్రం రూపంలో అందించారు. ప్రధానంగా జిల్లా కేంద్రంలో వడ్డెర సంక్షేమ భవన్ ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎస్టీ సాధన ఉద్యమం జిల్లావ్యాప్తంగా చేపట్టుటకు తమ వంతు సహకారం అందించాలని, అలాగే కొండ కోరియల్లో 25 నుండి 35 రాయితీ ఇవ్వాలని, ప్రతి మండల కేంద్రంలోనూ వడ్డే ఓబన విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని, వడ్డెర్ల రక్షణ చట్టాన్ని వర్తింపజేస్తూ గనులలో పారీలలో నిత్యం ప్రమాదాలు ఎదుర్కొంటున్న కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల వరకు మంజూరు చేయాలని, ఆదరణ పథకం కింద ఆధునిక పనిముట్లు ఉచితంగా మంజూరు చేయాలని, 50 ఏళ్ల నిండిన ప్రతి వడ్డెరకు పెన్షన్ మంజూరు చేయాలని, డిపాజిట్ లేకుండా నామినేషన్ పద్ధతుల ద్వారా 15 నుంచి 25 వరకు ప్రభుత్వం పనుల కేటాయించాలని, నిత్యం ఏదో ఒకచోట వడ్డెర్లపై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల చక్రపాణి, జాతీయ ఉపాధ్యక్షులు పల్లపు జయచంద్ర మోహన్, ఉపాధ్యక్షులు దండగల మారెప్ప, వడ్డెర సంఘం సీనియర్ నాయకులు ఎర్ర వంక పల్లి గంగులప్ప, ఉపాధ్యక్షులు వలిపి గంగరాజు, సీనియర్ వడ్డెర సంఘం నాయకులు కేతన వెంకటపతి, గొడ్డలి గల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- జిల్లా అధ్యక్షులు అనంత





అనంతను సన్మానిస్తున్న చింతకుంట మధు, అనంతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మల్లెల వేణు

**అనంతపురం సిటీ, జనవరి 16 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంలోని వైపల్యాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి సూచించారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన చింతకుంట మధు, జిల్లా సెక్రెటరీ ఆర్గనైజేషన్‌గా నియమితులైన మల్లెల వేణుగోపాల్‌కు వేరువేరుగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కలిసి సన్మానించారు. జిల్లా కమిటీలో అవకాశం కల్పించి నందుకు వారు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ సందర్భం గా జిల్లాఅధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అధికారంలోకి రావడంకోసం అన్నివర్గాల ప్రజలకు నోటికి వచ్చిన హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కూటమిప్రభుత్వం ఒక్క తీహామీని కూడా అమలు చేయడం లేదన్నారు. నూతన జిల్లా కమిటీ హామీల అమలు కోసం ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఓబిరెడ్డి, సాకే చంద్రశేఖర్, వైసీపీ నేతలు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉరవకొండ డిపో ఎస్‌టీఐ రమణమ్మపై విజిలెన్స్ విచారణ

- డ్యూటీకు రాకుండా దొంగ మస్టర్లు వేసుకోవడం, సిబ్బందిపట్ల దురుసు ప్రవర్తనపై పిర్యాదు
- ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి ఆదేశాలో 4 రోజులుగా విచారణ చేస్తున్న ఇన్‌స్పెక్టర్



ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్‌లోని సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌టీఐ) రమణమ్మ కార్యాలయం

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

ఉరవకొండ ఆర్టీసీ డిపోలో ఎస్‌టీఐ (సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్)గా విధులు నిర్వహిస్తున్న రమణమ్మపై వచ్చిన పిర్యాదులపై సత్యసాయి జిల్లాకు చెందిన ఆర్టీసీ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు విచారణ నిర్వహిస్తు న్నారు. ఎస్‌టీఐ రమణమ్మ విధులకు రాకుండానే విధులు నిర్వర్తించినట్లు ఆదివారాల్లో కూడా దొంగ మస్టర్లు వేసుకొంటున్నారని, డిపోలోని సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతూ అభ్యంతరక రంగా నడుచుకొంటున్నారని కార్మికులు ఇటీవలి కాలంలో విజిలెన్స్ డైరెక్టర్‌కు రాత మూలకంగా పిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే కడపకు చెందిన ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశా ల మేరకు సత్యసాయి జిల్లాకు చెందిన విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు ఉరవ కొండ డిపోకు చేరుకుని ఈనెల 12వ తేదీ నుండి సమగ్ర విచరణ చేపట్టారు. రాతమూలక పిర్యాదు ఆధారంగా రమణమ్మ వేసిన మస్టర్ల వివరాలతోపాటు పిర్యాదు దారులను పిలిచి దురుసు ప్రవర్తనపై ఒక్కొక్కరిగా విచారించి వారి వాగ్మూలాన్ని నమోదు చేస్తున్నారు. విచారణ నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారి శ్రీనివాసులును గురువారం విలేఖరులు కలవగా విచారణలో అన్ని విషయాలు బయటపడుతాయని సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని అన్నారు. కాగా ఎస్‌టీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న రమణమ్మ ఇటీవలి కాలంలోనే గుత్తి డిపో నుండి ఉరవకొండ డిపోకు బదిలీ అయినట్లు సమాచారం.

# ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఎన్టీఆర్ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

- ఆర్ట్స్ కళాశాల దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాట్లు
- పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు





ఏర్పాట్లను చేయిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, కీ.శే.నంద మూరి తారక రామారావు వర్ధంతికి అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 18నఎన్టీఆర్ వర్ధంతి జరుగు తుంది. నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహంవద్ద వర్ధంతికార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, జిల్లా టిడిపి అధికారప్రతినిధి సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు, రజక కార్పోరేషన్ డైరెక్టర్ చాకలి పరమేష్, నాయీబ్రా హ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహా, ఇతర నాయకులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని పరిశీలించి, అక్కడ రంగులు వేయించారు. అలంకరణ చేసేందుకు అన్ని సిద్ధం చేశారు. మరోవైపు ఎన్టీఆర్ వర్ధంతి రోజున సేవాకార్యక్రమాలు నిర్వహించేం దుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. వర్ధంతి కార్యక్ర మానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నారాయణస్వామి యాదవ్, మణి కంట బాబు, టిఎన్టీఇయుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్‌కుమార్, టిడిపి నాయకులు ఆదినారాయణ, తాటిమధు, మున్వర్, పూలబాషా, సిరిసాల రాంబాబు, చెక్క నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.